## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR:
G.BUCHI REDDY
8125972476

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక

QUICK TODAY Tv తెలుగు
8125972476

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 223 | సోమవారం | 18-05- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 223 | Monday | 18-05- 2026 | Price: ₹3/- | Pages: 8 |



# వారం రోజులు నిప్పులే

## 45 డిగ్రీలు దాటనున్న ఉష్ణోగ్రతలు

అత్యంత తీవ్రంగా వడగాలులు

అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు

తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక

**హైదరాబాద్, మే17 (క్విక్ టుడే న్యూస్):**

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల

మిగతా 2లో





# ట్రంప్ ఐదు కండీషన్లు

## ఇరాన్ యుద్ధం ముగించడానికి అమెరికా ఆంక్షలు

అణు కర్మాగారాలు, యురేనియం సహా ఇతర అంశాలు

**వాషింగ్టన్, మే17:**

పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలను ముగించేందుకు ఇరు దేశాల నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ ఒకరి కండీషన్లకు మరొకరు అంగీకరించడం లేదు. ఇటీవల

మిగతా 2లో

# ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

## 6 రోజుల్లోనే రికార్డ్ సమయంలోప్రకటన

**హైదరాబాద్, మే17(క్విక్ టుడే న్యూస్):**

ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ ఎప్‌సెట్ 2026 ఫలితాలు విడుదలయ్యాయి. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు కేవలం 6 రోజుల్లోనే రికార్డ్ సమయంలో ఫలితాలు విడుదల చేశారు. అభ్యర్థులు అధికారిక

మిగతా 2లో






# ప్లేఆఫ్‌కు ఆర్‌సీబీ

## ఐపీఎల్ 2026 సీజన్ లో తొలి జట్టుగా ఘనత

పంజాబ్ కింగ్స్ పై 23 పరుగులతో థ్రిల్లింగ్ విక్టరీ

**ధర్మశాల, మే17:**

ఐపీఎల్ 2026 సీజన్ లో ప్లే ఆఫ్స్ కు చేరిన తొలి జట్టుగా డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఘనత వహించింది. ఆదివారం డబుల్ హెడర్ లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్ లో గతేడాది రన్నరప్ పంజాబ్ కింగ్స్ పై 23

మిగతా 2లో



# రైతులను ఆదుకోండి

## కేంద్రానికి ఏపీ సీఎం చంద్రబాబు లేఖ

**అమరావతి, మే17::**

వ్యవసాయ రంగంపై ట్రంప్ టారిఫ్ ప్రభావంతో పలు పంటలు పండిస్తున్న రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పన్నుల పెరుగుదల, అంతర్జాతీయ సుంకాల ప్రభావంతో పొగాకు, ఆక్వా రంగాల రైతులు తీవ్రమైన సంక్షోభాన్ని

మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
సోమవారం 18 మే 2026
quicktodaynews.com




## ట్రంప్ ఐదు కండీషన్లు

దాదాపు 14 పాయింట్ల ఫార్ములాను ఇరాన్ పంపగా అమెరికా రిజెక్ట్ చేసింది. ఉద్రిక్తతలు తమకు కూడా నష్టాన్ని కలిగిస్తుండటంతో త్వరగా ముగించడానికి ఇరాన్ ముందు అమెరికా 5 ప్రధాన కండీషన్లు పెట్టినట్లు తెలుస్తోంది. ఇందులో ఇరాన్ అణు కర్మాగారాలు, యురేనియం సహా అనేక ఇతర అంశాల్ని డొనాల్డ్ ట్రంప్ ప్రస్తావించారు. ఇరాన్ ప్రభుత్వ ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం.. అమెరికా చర్చల సందర్భంగా తన మొదటి కండీషన్లో టెహ్రాన్ పై ఇప్పటికే విధించిన ఆంక్షలు, తన విధానాల వల్ల ఇరాన్ కు జరిగిన నష్టానికి ఎలాంటి పరిహారం ఇవ్వదని పేర్కొంది. దీనంతో పాటు, ఇరాన్ తన 400 కిలోల సుసంపన్న యురేనియంను వాషింగ్టన్ కు అప్పగించాలని అమెరికా డిమాండ్ చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, అమెరికా 3వ కండీషన్.. ఇరాన్ తన మొత్తం అణు సౌకర్యాలలో (న్యూక్లియర్ ఫెసిలిటీస్) ఒకదాన్ని మాత్రమే సరిగ్గా ఉంచుకోవచ్చని పేర్కొంది. నాల్గో కండీషన్.. ఇరాన్‌కు విదేశాలలో ఉన్న ఆస్తులలో 25 శాతం తిరిగి విడుదల చేయడానికి అమెరికా నిరాకరించింది. దీంతో పాటు 5వ కండీషన్లో అమెరికా వివిధ రంగాలలో ఉద్రిక్తతలు ముగించడానికి చర్చలలో పురోగతి, ముగింపు కోసం ఇరాన్‌పై ఒత్తిడి చేసింది. ఇరాన్ మెహర్ న్యూస్ ఏజెన్సీ అమెరికా కండీషన్లపై ఇలా రిపోర్ట్ చేసింది. 'అమెరికా యుద్ధాన్ని ముగించడానికి ఇరాన్ ప్రతిపాదనపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. అమెరికా యుద్ధంలో సాధించలేని అన్ని డిమాండ్లను చర్చల ద్వారా నెరవేర్చుకోవాలని కోరుకుంటోంది. దీనివల్ల చర్చలు మళ్లీ మొదటికి రానున్నాయి' అని పేర్కొంది. ఇరాన్ కూడా చర్చల కోసం నమ్మకాన్ని పెంపొందించే 5 ముందస్తు షరతులు అమెరికా ముందు పెట్టిందని మీడియా తెలిపింది.

## రైతులను ఆదుకోండి

ఎదుర్కొంటున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు రంగాలపై ఆధారపడి లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని, ప్రస్తుత పరిస్థితుల వల్ల వారి జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించి, మార్కెట్‌ను కాపాడేలా కేంద్ర ప్రభుత్వ విధానాల్లో మార్పులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని రైతులను ఆదుకోవాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్‌లకు విడివిడిగా అత్యవసర లేఖలు రాశారు. 2026 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వచ్చిన సవరించిన పన్నుల విధానం, ఎక్సైజ్ డ్యూటీ వల్ల పొగాకు రైతులు తీవ్ర నష్టాల్లోకి కూరుకుపోయారని వివరించారు. ఈ పెంచిన పన్నుల విధానాన్ని, ఎక్సైజ్ డ్యూటీని కేంద్ర ప్రభుత్వం వెంటనే మళ్లీ సమీక్షించాలని ఆయన తన లేఖలో కేంద్ర మంత్రులను కోరారు.

# వారం రోజులు నిప్పులే



మార్చును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రానున్న ఆరు రోజుల్లో వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు. బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా తాగునీటి బాటిల్‌ను వెంట ఉంచుకోవాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఈ కాలంలో ఎండకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉండటం శ్రేయస్కరం అని వాతావరణ శాఖ తెలిపింది.

# ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

వెబ్‌సైట్ https://eapcet. tgche.ac.in/ లో ఫలితాలు చెక్ చేసుకోవాలని ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.వి జయకుమార్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ఉదయం 11 గంటలకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన, జేఎన్‌టీయూ–హెచ్ వీసీ టి.కిషన్‌కుమార్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి తెలంగాణ విద్యాశాఖ అత్యంత వేగంగా ఫలితాలు విడుదల చేసి రికార్డు సృష్టించింది. తెలంగాణ ఎప్‌సెట్ 2026 పరీక్షలు పూర్తయిన కేవలం 6వ రోజే ఫలితాలను విడుదల చేయడం విశేషం. విద్యార్థుల సమయం వృధా కాకుండా ఉండేందుకు, కాలేజీల్లో ప్రవేశాలకు సంబంధించి కౌన్సెలింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, ఈ ఏడాది పరీక్ష ముగియగానే ప్రాథమిక కీ ఆధారంగా విద్యార్థుల కంప్యూటర్ స్క్రీన్‌పై వారి మార్కులు నేరుగా చెక్ చేసుకునేలా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

### ఇంజనీరింగ్ టాపర్లు వీరే..

ఈ ఏడాది ఎప్‌సెట్‌లో ఇంజనీరింగ్ విభాగంలో 1,97,241 మంది విద్యార్థులు.. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 84,954 మంది విద్యార్థులు ఎగ్జామ్ రాశారు. ఎం రుషి అనే విద్యార్థిని 156.63 మార్కులతో ఇంజనీరింగ్ విభాగంలో స్టేట్ టాపర్‌గా నిలిచింది. బెజగామ అన్షుల్ (148.70) రెండో ర్యాంక్ సాధించగా.. ఏపీకి చెందిన వంశీధర్ రెడ్డి (147.05) 3వ ర్యాంక్, జొన్నల రోషన్ మణిదీప్ రెడ్డి (144.44) 4వ ర్యాంకులు సొంతం చేసుకున్నారు. ఆదుల సాయి నికిత్ (143.30) టాప్ 5గా నిలిచాడు. టాప్ 10లో సగం మంది మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన వారే ఉండటం విశేషం.

# ప్లేఆఫ్‌కు ఆర్‌సీబీ

పరుగులతో థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. దీంతో 18 పాయింట్లతో నాకౌట్ బెర్తును దక్కించుకుంది. ఇక ధర్మశాలలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 222 పరుగులు చేసింది. ఆల్ రౌండర్ వెంకటేష్ అయ్యర్ స్టన్నింగ్ ఫిఫ్టీ (40 బంతుల్లో 73 నాటౌట్, 8 ఫోర్లు, 4 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో హర్ ప్రీత్ బ్రార్ కు రెండు వికెట్లు దక్కాయి. ఛేజింగ్ లో ఓవర్లన్నీ ఆడిన పంజాబ్ కింగ్స్ 8 వికెట్లకు 199 పరుగులు మాత్రమే చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ శశాంక్ విధ్వంసక ఫిఫ్టీ (27 బంతుల్లో 56, 4 ఫోర్లు, 4 సిక్సర్లు ) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. రసిక్ సలామ్ కు 3, భువనేశ్వర్ కుమార్ కు రెండు వికెట్లు దక్కాయి. ఇక ఈ పరాజయంతో పంజాబ్ కు ప్లే ఆఫ్స్ అవకాశాలు సన్నగిల్లాయి. ఇక ఒక్క మ్యాచ్ మాత్రమే మిగిలి ఉండటంతో ఈ మ్యాచ్ లో గెలిచినా, సమీకరణాలు కూడా కలిసి వస్తేనే, ప్లే ఆఫ్స్ కు చేరే అవకాశముంటుంది.

